క్లుప్తంగా

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కురుపాం: ఏపీ మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.రామలక్ష్మి శనివారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు మార్చి 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు www.cre.ap.gov.inలోదరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

31లోగా పన్ను చెల్లిస్తే వడ్డీ మాఫీ

పాలకొండ: ఆస్తి పన్ను చెల్లింపులపై ప్రభుత్వం వడ్డీ రాయితీ ఇస్తోందని కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు తెలిపారు. జీఓ నంబర్ 35 ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటిపన్ను, ఖాళీ జాగాల పన్ను బకాయిలపై ప్రభుత్వం వడ్డీ పూర్తిగా మాఫీ చేస్తుందన్నారు. ఈ నెల 31లోగా పన్నులు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. నగర పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి గ్రామదేవత ఉత్సవాలు

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని దిగువ మండ గ్రామంలో అంగరాడ తల్లి త్రిరాత్రి జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామదేవతకు ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రివేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వైద్య సేవలు విస్తృతం చేయాలి


సిబ్బందికి సూచనలు చేస్తున్న డాక్టర్ రవికుమార్


పాలకొండ రూరల్: వేసవిలో ప్రజలు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా గ్రామీణ వైద్య సిబ్బంది తమ సేవలను మరింత విస్తృతం చేయాలని ఎం.సింగుపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.రవికుమార్ అన్నారు. శనివారం సిబ్బందితో సమీక్ష చేపట్టారు. పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లుపై ఆరా తీశారు. అంగన్‌వాడీలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధి పనులు జరుగుతున్న చోట్ల ప్రథమ చికిత్సపై వేతనదారులకుఅవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి గగారిన్

సీతంపేట: పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి గగారిన్ అన్నారు. మల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు శనివారం మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. పబ్లిక్ పరీక్షలు రాసేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, చదివినది ఎలా గుర్తుంచుకోవాలి, ఎలా రాస్తే పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చు, తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం పాలక నారాయుడు, డిప్యూటీ వార్డెన్ వీరేషు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో కార్యక్రమం


భామిని: బాలేరులో ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పాలకొండ రూరల్: ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో డ్రాప్స్‌ను తప్పనిసరిగా వేయించాలని అన్నవరం పీహెచ్‌సీ వైద్యాధికారి వి.కమల్ నాథ్ సూచించారు. మండల పరిధిలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై సింగన్నవలస, పరుశురాంపురం, తదితర గ్రామాల్లో వైద్య సిబ్బందితో కలిసి విస్తృత ప్రచారం చేశారు.
పాలకొండ: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని ఓని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగమణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.
భామిని: పోలియో మహమ్మారి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని భామిని, బత్తిలి, బాలేరు వైద్యాధికారులు కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు.
గరుగుబిల్లి: మండలంలోని రావివలస పీహెచ్‌సీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వైద్యాధికారి కె.కార్తీక్ వెల్లడించారు. పీహెచ్‌సీ పరిధిలో 15 కేంద్రాల్లో పోలియో చుక్కల పంపిణీ చేపట్టేందుకు వైద్య బృందాలను నియమించినట్లు చెప్పారు.
గుమ్మలక్ష్మీపురం: ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తాడికొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.బుద్ధేశ్వరరావు కోరారు.


రూ.22 లక్షలతో ఏర్పాటుచేసిన హెల్త్ వెల్‌నెస్ కేంద్రం

అభివృద్ధికి కేరాఫ్.. గొటివాడ


రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం

- సుమారు రూ.2 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు
- డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.9 కోట్ల వరకు సంక్షేమ లబ్ధి

ఇది కదా.. అభివృద్ధి

కురుపాం: టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామాలు వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు కురుపాం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దారు. ప్రజా సమస్యలు తెలుసు కుని వాటిని పరిష్కరించడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు కృషిచేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడంతో ప్రతీ గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క గొటివాడ పంచాయతీలోనే సుమారు రూ.2 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పంచాయతీ పరిధిలో గొటివాడ, బోరిబండిగూడ, లండగొర్లి, లండగొర్లి గూడ, తెన్నుఖర్జ, నేరేడువలస, సుందరయ్య నగర్, బల్లుకోట, లోమడ గిరిజన గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో అర్హులైన 13,211 మందికి సంక్షేమ పథకాల ద్వారా రూ.5.84 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. పరోక్ష నగదు బదిలీ ప్రయోజనాల ద్వారా 939 మంది లబ్ధిదారులకు రూ.2.96 కోట్లు లబ్ధి చేకూరింది. రూ.1.20 కోట్లతో 1.6 కిలోమీటర్ల బీటీరోడ్డు నిర్మించారు. రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.21.80 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ.22 లక్షలతో హెల్త్ వెల్‌నెస్ కేంద్రం నిర్మించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి జరగడంతో ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా ఉన్నారు.


రూ.1.20 కోట్లతో చేపడుతున్న బీటీరోడ్డు పనులు

చురుగ్గా అభివృద్ధి పనులు



దశాబ్దాలుగా మా పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామంలో రైతుభరోసా కేంద్రం, సచివాలయం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నిర్మించడం జరిగింది. అలాగే గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించడంతో రహదారి సమస్యకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ప్రత్యేక చొరవ తీసుకుని పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించారు.
– తిమ్మక తట్టమ్మ, సర్పంచ్, గొటివాడ పంచాయతీ

పార్టీలకు అతీతంగా..



వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్రజల వద్దకే పాలన అందుతోంది. గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి.
– తిమ్మక సునీత, ఎంపీటీసీ సభ్యురాలు, పాడి ప్రాదేశికం


రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం

ఆర్టీసీ ఉద్యోగుల ఆరాధ్య దైవం సీఎం జగన్

- వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్


మాట్లాడుతున్న అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణ

పాలకొండ రూరల్: రాష్ట్రంలో 53వేల పైచిలుకు ఆర్టీసీ ఉద్యోగుల పాలిట ఆరధ్య దైవం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీ రమణ అన్నారు. పాలకొండ డిపో పరిధిలోని కార్యాలయంలో శనివారం అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరావు నేతృత్వంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదాయ మార్గాల పేరుతో అధికారులు పలు మార్గాల్లో సర్వీసులను నిలుపుదల చేయడం సరికాదన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, సదరు అధికారులు తీరుమార్చుకోవాలని కోరారు. మన్యం జిల్లా ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రాంతాలకు బస్సులు నడిపించాలన్నారు. జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్థానిక డిపో నుంచి విశాఖకు 15 సర్వీసులు నిలుపుదల చేయటం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం వల్ల కలిగే ఇబ్బందులు, ఆర్థిక నష్టాలను వివరించారు. సమావేశంలో డిపో కార్యదర్శి బీఆర్ కుమార్, సీసీఎస్ డెలిగేట్ వైకుంఠరావు, సతీష్, నీలయ్య, రమణ, దొర పాల్గొన్నారు.

ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి

- ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

జియ్యమ్మవలస: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పిలుపునిచ్చారు. చినమేరంగిలో శనివారం పార్టీ నాయకులు, మండల, గ్రామ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని, ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను, ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుని సీఎం జగనన్నకు కానుకగా ఇద్దామన్నారు. ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ.. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని ప్రతి ఇంటికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మూడడ్ల గౌరీశంకరరావు, జెడ్పీటీసీ శశికళ, వైస్ ఎంపీపీ జి.సంపత్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ లోలుగు నారాయణరావు, మండల కమిటీ నాయకులు పల్ల అనంతరావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పేదలకు అండగా జగనన్న ప్రభుత్వం


కురుపాం: ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న గౌరీశంకరరావు

కురుపాం: నిరుపేదలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, మొండెంఖల్ గ్రామ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకరరావు అన్నారు. మొండెంఖల్ పంచాయతీ కేంద్రంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇళ్ల పట్టాలను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్ఓ అరుణజ్యోతి, వెల్ఫేర్ అసిస్టెంట్ బి.ఆనంద్, వలంటీర్లు పాల్గొన్నారు.
పాలకొండ: మండలంలోని వెలగవాడ వద్ద జగనన్న కాలనీల్లో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో, సచివాలయ సిబ్బంది, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

సీతంపేట: ఎన్నికల ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజశేఖర్ అన్నారు. స్థానిక ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని బీఎల్ఓలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, పోలింగ్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని సూచించారు. సమావేశంలో సీతంపేట, భామిని, పాలకొండ, వీరఘట్టం మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు

భామిని: మండలంలోని బాలేరు–1 సచివాలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తోట సింహాచలం ఆధ్వర్యంలో 'మేము సిద్ధం–మా బూత్ సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ బూత్‌ల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి ఎన్నికల బాధ్యతలను అప్పగించారు. ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీకి మద్దతు కూడగట్టాలని సూచించారు. జేసీఎస్ మండల కన్వీనర్ కొత్తకోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ పాలక ఉషారాణి, సర్పంచ్ జామి ప్రభాకర్, పార్టీ నాయకులు దామోదర కంతయ్య, దామోదర నాగయ్య, కిల్లారి చంటి, కొత్తకోట ఆంజనేయులు, మేడిబోయిన చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

- జెడ్పీ సీఈఓ రాజ్‌కుమార్


రికార్డులను పరిశీలిస్తున్న సిబ్బంది

గరుగుబిల్లి: మండల పరిషత్ అభివృద్ధి నిధులకు సంబంధించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ సీఈఓ కె.రాజ్‌కుమార్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. మండల పరిషత్ అభివృద్ధికి 2022–24 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై డిపార్ట్‌మెంటల్ విచారణచేసి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట తులసీనాథ్, బి.శ్రీధర్, ఎన్.అర్జునరావు తదితరులున్నారు.

తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు

వేసవి దృష్ట్యా ఉమ్మడి జిల్లాలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.16 కోట్లు, 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో ఉమ్మడి విజయనగరం పరిధిలోని 34 మండలాలకు రూ.24 కోట్లు కేటాయించి తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీడీలను ఆదేశించారు.

పేదల సొంతింటి కల నేరవేరుతోంది


లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

- ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం: జగనన్న హౌసింగ్ కాలనీల ద్వారా ప్రతీ పేదోడి సొంతింటి కల నెరవేరుతోందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 906 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. విద్యుత్‌శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చాలా గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. దీనిపై ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు స్పందిస్తూ.. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఏఈ బాలాజీకి సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వైస్ ఎంపీపీ పర్రి విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు కర్రి గోవిందరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, పాలకొండ ఏఎంసీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, తహసీల్దార్ జయప్రకాష్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పాలన

- తూడి గ్రామ సచివాలయం, ఆర్‌బీకేలను ప్రారంభించిన ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్


గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

వీరఘట్టం: ప్రజల వద్దకే సంక్షేమ పాలన తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండలంలోని తూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను శనివారం ప్రారంభించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను పల్లె ప్రజలకు చేరవేస్తున్నారన్నారు. గ్రామాల్లో మునుపెన్నడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే.. ప్రతిపక్షాలకు కనిపించకపోవడం శోచనీయమన్నారు. టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కళ్లుండీ చూడలేని ధ్రుతరాష్ట్రులుగా చరిత్రలో మిగిలిపోతారని దుయ్యబట్టారు. రాజ్యాధికారం కోసం ఎన్ని అడ్డదారులు తొక్కడానికైనా, ఎన్ని అసత్య ఆరోపణలు చేయడానికైనా మేము సిద్ధమంటూ టీడీపీ, జనసేనలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. పిన తండ్రికి పట్టం కట్టాలని దత్తపుత్రుడు సొంత పార్టీ కార్యకర్తలనే టీడీపీకి తాకట్టుపెట్టాడని పవణ్ కళ్యాణ్‌పై విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, సర్పంచ్ కుద్దిగాన వెంకటరమణమూర్తి, వైస్ ఎంపీపీ పర్రి విజయకుమారి, పాలకొండ ఏఎంసీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, పాలమెట్ట సర్పంచ్ ఉదయాన జగన్మోహనరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, జిల్లా కార్యదర్శి కళింగ ప్రేమభూషణరావు, పీఏసీఎస్ కర్రి గోవిందరావు, మండల కోఆప్షన్ సభ్యుడు వైశ్యరాజు గోవిందరాజు, నీలం సత్యంనాయుడు, చందక వెంకటరమణ, మెరుగుల చంద్రమౌళీ, తదితరులు పాల్గొన్నారు.

ముక్కిడి పోలమ్మ జాతర ప్రారంభం

సీతంపేట: మండలంలోని పులిపుట్టి సమీపంలో వెలసిన ముక్కిడి పోలమ్మ అమ్మవారి జాతర శనివారం నుంచి ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతరకు పరిసర గ్రామాలతో పాటు కొత్తూరు, పాలకొండ, పాతపట్నం, హిరమండలం తదితర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. పాలకొండ ఎమ్మెల్యే కళావతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రకృతి సాగు విధానం లాభదాయకం


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సత్యంనాయుడు

గరుగుబిల్లి: ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగుచేసేలా రైతులకు అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ పీడీ వై.సత్యంనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో మండల సమైఖ్య ఆధ్వర్యంలో సీఆర్‌పీలు, ఐసీఆర్‌పీలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎంలు పి.షణ్ముఖరాజు, ప్రవీణ్, ఏపీఎం పి.అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎం విధానంతో నిరంతర ఆదాయం

గరుగుబిల్లి: ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరించే ఏటీఎం పద్ధతిలో 365 రోజులు పంటలు సాగుచేస్తూ నిరంతరం ఆదాయాన్ని పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం రీజనల్ థిమోటిక్ లీడర్ కె.ప్రకాష్ అన్నారు. మండలంలోని తోటపల్లి ఆర్‌బీకే పరిధి నందివానివలస గ్రామంలో 20 సెంట్లు పొలంలో ఏటీఎం పద్ధతిలో సాగుచేస్తున్న పంటలను శనివారం ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగుచేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో డీపీఎం పి.షణ్ముఖరాజు, రైతులు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న రీజనల్ థిమోటిక్ లీడర్ కె.ప్రకాష్, తదితరులు